

ఉష్ణోగ్రత సమాచారం (గరిష్ఠం)
హిందూపురం: 37.0
పెనుకొండ: 38.0
మడకశిర: 37.0

క్లుప్తంగా

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

అమరాపురం: ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రజల ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెల్త్ సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌ఓలు, పాల్గొన్నారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి

చిలమత్తూరు: మండలంలో ఇప్పటి వరకూ రైతు భరోసా పొందని రైతులు ఎవ్వరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి వంశీకృష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నూతనంగా పాసు పుస్తకాలు పొందిన వారు, ఇప్పటి వరకూ అర్హత ఉండి పథకం వర్తించని వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సంబంధిత ఆర్బీకేలో పట్టాదారు పాసుపుస్తకం 1బీ, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాసు పుస్తకం జిరాక్స్ కాపీలు అందజేయాలన్నారు.

గిరిజనులు ఐకమత్యంగా ఉండాలి



ర్యాలీ చేస్తున్న దళిత, గిరిజన నాయకులు

లేపాక్షి: సమాజంలో దళితులు, గిరిజనులు ఐకమత్యంగా ఉన్నప్పుడే ఆర్థికంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అఖిల భారత దళిత, గిరిజన సంఘం అధ్యక్షుడు డాక్టర్ మనవల ఆంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక ఆర్‌జేహెచ్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం జరిగింది. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, దళిత, గిరిజనుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు సంఘం కట్టుబాట్లు, నాయకుల పనితీరు గురించి తెలియజేశారు. సంఘం సభ్యులంతా ఐకమత్యంగా ఉంటూ సమస్యలు పరిష్కరించాలన్నారు. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



అలంకరణలో లక్ష్మీనిడిమామిడమ్మ దేవి

మడకశిరరూరల్: జమ్మానిపల్లి గ్రామంలో వెలిసిన లక్ష్మీ నిడిమామిడమ్మదేవి ఆలయ 36వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం పురోహితులు హోమం, గణపతి, గంగపూజ, పూర్ణహుతి, కళశస్థాపన తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు జ్యోతులు మోసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అనంతపురం వెళ్లి పింఛన్ అందజేత



పింఛన్ అందజేస్తున్న వలంటీర్

పెనుకొండ: అనంతపురానికి వెళ్లి వలంటీర్ అజయ్‌కుమార్ నాయక్ శుక్రవారం పింఛన్ అందించాడు. పట్టణంలోని శ్రీరాములయ్య కాలనీకి చెందిన ఆదిలక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ అనంతపురంలోని పావనీ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రతి నెలా వచ్చే పింఛన్ ఆమెకు అనంతపురం వెళ్లి పంపిణీ చేశాడు.

అంగన్‌వాడీ పోస్టు రిజర్వేషన్ మార్చాలి

పరిగి: మండలంలోని మోదా–3 అంగన్‌వాడీ కేంద్రంలో హెల్పర్ పోస్టు రిజర్వేషన్ మార్చాలని స్థానికులు కోరుతున్నారు. ఇటీవల అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారు. అయితే ఐసీడీఎస్ ప్రాజెక్టు హిందూపురం పరిధిలో ఉన్న మోదా–3 అంగనవాడీ కేంద్రంలో పని చేయడానికి హెల్పర్ పోస్టుకు 31హెచ్‌హెచ్ (హియరింగ్ హ్యాండీక్యాప్డ్) చెవిటి వికలాంగత్వం కలిగిన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. మోదాలోని ఈకేంద్రం పరిధిలో అర్హులు లేరని స్థానికులు చెప్తున్నారు. ఎక్కువగా బీసీలే ఉన్నారని అంటున్నారు. రిజర్వేషన్‌లో పేర్కొన్న విధంగా కాకుండా ఈ స్థానాన్ని జనరల్‌గా మార్చి నోటిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నారు.

ఇంటింటా 'జగనన్నే మా భవిష్యత్తు'



హిందూపురం: జగనన్నే మా భవిష్యత్తు కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్సీ ఇక్బాల్



మడకశిర: ప్రభుత్వ పనితీరుపై మహిళ అభిప్రాయాన్ని నమోదు చేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి, సోమందేపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర నారాయణ



హిందూపురం: జగనన్న మా నమ్మకం.. జగనన్నే మా భవిష్యత్తు అనే నినాదం ప్రజల గుండెల్లో నుంచి పుట్టిందని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. శుక్రవారం బెంగళూరు రోడ్డులోని ఆర్‌కే ఫంక్షన్‌హాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గృహసారథులు, గ్రామ వార్డు కన్వీనర్లు, పార్టీ నాయకులు అందరూ కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇది పార్టీ నినాదం కాదని, ప్రజల మనోగతం నుంచి పుట్టిందని తెలిపారు. ఈనెల 20వ తేదీ వరకూ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రతి ఇంటికీ ఇద్దరు గృహసారథులు, వలంటీర్ వెళ్లి టీడీపీ సర్కారు, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య తేడాను వివరిస్తారన్నారు. ప్రజా సర్వేలోని ఐదు ప్రశ్నలను అడిగి వివరాలు నమోదు చేస్తారని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వానికి మద్దతు తెలిపి అండగా నిలుస్తామన్న వారు 8296082960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇస్తే.. జగనన్న సందేశంతో ఐవీఆర్‌ఎస్ కాల్ వస్తుందన్నారు. అలాగే జగనన్న మద్దతు తెలిపిన ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను అతికించడం జరుగుతుందన్నారు. గత టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీలు పచ్చచొక్కా నాయకులు ప్రజలను దోచుకున్నారన్నారు. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పథకాలను పారదర్శకంగా అందజేస్తోందన్నారు. ప్రజలకు పథకాలు అందజేస్తుంటే ప్రజలను సోమరులను చేస్తున్నారని.. టీడీపీ తాము అధికారం వస్తే ఈ సంక్షేమ పథకాలన్నీ తీసివేస్తామంటున్నారని తెలిపారు. టీడీపీ నాయకులే ప్రజల సొమ్మును పంది కొక్కుల్లా దోచుకున్నారన్నారు. వైఎస్సార్‌సీపీది ప్రజా ప్రభుత్వం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో వచ్చినప్పటి నుంచి నేటి వరకూ బడుగు బలహీన మైనార్టీ పేద ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ జబివుల్లా, కౌన్సిలర్లు, జెడ్పీటీసీలు నాగభూషణం, శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్లు, నాయకులు నారాయణస్వామి, పురుషోత్తంరెడ్డి, రాజారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాము, చాందూ పాల్గొన్నారు.

హిందూపురం: మండలంలోని చలివేందలలో శుక్రవారం ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ప్రారంభించారు. ఎమ్మెల్సీ ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ప్రజా మద్దతు పుస్తకంలో ప్రశ్నలను అడుగుతూ అభిప్రాయాలను సేకరించారు. అనంతరం ఇంటి యాజమానికి రశీదులిచ్చి ఇంటికి స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఉపేంద్రరెడ్డి, వైస్ ఎంపీపీ రఘునాథరెడ్డి, ఇన్‌చార్జ్ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు లోకేష్, నాయకులు పురుషోత్తం రెడ్డి, రాము, నరేష్, ఏకసప్ప, వినోద్, బాబుల్లి, రమణ పాల్గొన్నారు.

పేదల పక్షపాతి వైఎస్ జగన్

- ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేదల పక్షపాతి అని స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని చీపులేటి(5వవార్డు)లో జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించడమే కాకుండా గత ప్రభుత్వం చేసిన అన్యాయాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ఇంటింటికీ అతికించారు. ప్రజలు స్వచ్ఛందంగా మిస్డ్‌కాల్ ఇచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు మద్దతుగా నిలిచారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు స్వచ్ఛందంగా మద్దతు పలుకుతున్నారని తెలిపారు. ఏ ప్రభుత్వం కూడా గతంలో ఇలాంటి సంక్షేమ పథకాలను అమలు చేయలేదని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాట తప్పకుండా సంక్షేమ పథకాలను అమలు చేసి ఆదుకుంటున్నారని ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిందని మహిళలు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. వైఎస్ జగన్ డ్వాక్రా రుణాలను మాఫీ చేసి అండగా నిలబడ్డారని మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజలే నేరుగా భాగస్వామ్యం కావడం ముఖ్యమంత్రికి అండగా నిలబడుతున్నారని తెలిపారు. ఈ మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకటక్ష్మమ్మ, జేసీఎస్ కన్వీనర్ ఈశ్వర్, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, వైస్‌ఎంపీపీ మూర్తి, కౌన్సిలర్లు నాగేంద్ర, దాసన్న, అన్సర్, అంజన్, స్థానిక నాయకులు సైపుల్లా, నాగేంద్ర యాదవ్, సత్యనారాయణరెడ్డి, జమ్మానిపల్లిమూర్తి, మంజునాథ్, జయరాజ్, బాలకృష్ణారెడ్డి, గోపి, చంద్ర, నాగభూషణ్‌రెడ్డి, అంజలి, ఫకృద్దీన్, రంగనాథ్, నరసింహ, నగేష్, రవి, ధను, నవీన్, రవీంద్రారెడ్డి, హారున్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: మండలంలోని గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ ఇంటి తలుపుకున స్టిక్కరు వేసి కరపత్రాన్ని అందించారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రజలు తెలియజేశారు. మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌ను చేసుకొంటామని తెలిపారు. జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్, ప్రజా ప్రతినిధులు, గృహసారథులు పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలోని సచివాలయాల పరిధిలో ఇంటింటా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని శుక్రవారం జేసీఎస్ మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ ఈరన్న, సచివాలయాల కన్వీనర్లు గృహసారథులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఈ మూడున్నరేళ్లలో ప్రభుత్వం ఆయా కుటుంబాలకు చేసిన సాయాన్ని వివరించారు. ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గుడిబండ: వచ్చే ఎన్నికల్లోనూ మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్ననే ఆశీర్వదించాలని జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు కోరారు. శుక్రవారం జంబులబండ గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్ళి సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. జేసీఎస్ మండల కన్వీనర్, సర్పంచ్ నరసమ్మ, వైస్ ఎంపీపీ రత్నమ్మ, సచివాలయ కన్వీనర్లు పాండు, గిరిధర్, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

మడకశిర(అగళి): అగళి మండలంలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రారంభించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్టిక్కర్లు అతికించడంతోపాటు వైఎస్ జగన్‌కు మద్దతుగా మిస్డ్‌కాల్ ఇప్పించారు.

పెనుకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే ఉజ్వల భవిష్యత్తు అని నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బీటీఆర్ కాలనీలో శ్రీరాములయ్య కాలనీ, ఎగువగడ్డ, తదితర సచివాలయాల పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్లను విడుదల చేశారు. నగర పంచాయతీ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బోయ నరసింహ గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో కలిసి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు, చంద్రబాబు హయాంలో ప్రజలకు జరిగిన అన్యాయం, ఇచ్చిన హామీలను చంద్రబాబు తుంగలో తొక్కిన విషయాలపై ప్రజలకు తెలియజేశారు. వైస్‌చైర్మన్ సునీల్, నందిని, జయశంకరరెడ్డి, కౌన్సిలర్‌లు రామాంజనేయులు, రఘునాథరెడ్డి, కిరణ్, బోయ బాబు, యాసిన్, ఫరీద్, గణేష్, చండానాయక్, శంకరరెడ్డి, నాయుడు, సచివాలయ కన్వీనర్ రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

పెనుకొండ రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని , అందులో భాగంగానే మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ ఉమర్ ఫరూఖ్ పేర్కొన్నారు. 1వ వార్డు, ఇస్లాపురం, 2వ వార్డు వెంకట రెడ్డిపల్లి, 3వ వార్డు తిమ్మాపురం నగర పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. వైస్ చైర్మన్ సునీల్, నాయకులు వైశాలి జయశంకర్ రెడ్డి, 2వ వార్డు కౌన్సిలర్ శేషాద్రి, గోపాల్, వెంకటేశులు, తిమ్మారెడ్డి, సచివాలయ కన్వీనర్లు, రాము పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మునిమడగులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ చంద్రకళ,సర్పంచ్ అశ్వర్థనారాయణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాసులు, నీరుగంటి వెంకటరాముడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రొద్దం: మండల వ్యాప్తంగా మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. అన్ని గ్రామ సచివాలయ పరిధిలోని ఉదయం 7 గంటల నుంచి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఎంపీపీ చంద్రశేఖర్, స్థానిక సర్పంచ్ రూప, మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, సచివాలయాల సమన్వయకర్త ఆర్‌పి రవిశేఖర్‌రెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతీరెడ్డి పాల్గొన్నారు.

గోరంట్ల: మండలంలోని గోరంట్ల, మల్లాపల్లి, మందలపల్లి, పూలేరులో శుక్రవారం వైఎస్సార్ పార్టీ ముఖ్యనాయకులు, సర్పంచులు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ ముఖ్యులు ప్రతి గడపకూ వెళ్లి మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను అతికించారు.

పరిగి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. శుక్రవారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించడంతో పాటు స్టిక్కర్లను అంటించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, ఎంపీపీ సవిత, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీవీ రమణ, కాణిపాకం ఆలయ ట్రస్టు చైర్మన్ మారుతీ స్వామి, జెడ్పీటీసీ శ్రీరామప్ప, సచివాలయ మండల కన్వీనర్ గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు వైఎస్ జగన్ వైపే ఉన్నారు

సోమందేపల్లి: అన్ని పార్టీలు ఏకమై కుట్రలు పన్నినా ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డివైపే ఉన్నారని శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన సోమందేపల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్యాకేజీ కోసం ఏపార్టీ వైపు వెళతారో తెలియని పరిస్థితి ఉందన్నారు. ప్రజలు, సమస్యల పట్ల అవగాహన లేనితనం నారాలోకేష్‌ది అన్నారు. పాదయాత్రకు ఎక్కడా స్పందనలేదని, పార్టీ నాయకులు రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి ప్రతిచోటా గొడవలు సృష్టిస్తున్నట్లు తెలిపారు. అడ్డదారిలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించి, సంబర పడిపోతున్న టీడీపీకి వచ్చే ఎన్నికల్లో అడ్రస్ లేకుండా చేస్తారని చెప్పారు. తప్పకుండా 175 స్థానాల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. ప్రతి గడపలో మా భవిష్యత్ జగన్‌తోనే సాధ్యం అని ప్రజలు అభిప్రాయ పడుతున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గజేంద్ర, సర్పంచ్ రామాంజినేయులు, మాజీ సర్పంచ్ లు లక్ష్మీనరసప్ప, కంబాలప్ప, సింగిల్ విండో చైర్మన్లు ఆదినారాయణ రెడ్డి కొల్లప్ప సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, నరసింహ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే శంకర నారాయణ



ఆసరా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ

సోమందేపల్లి: రాష్ట్ర చరిత్రలో ఎవరూ చేయని విధంగా మహిళల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెద్దపీట వేశారని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో మహిళలు తాళిబొట్లు తాకట్టు పెట్టుకున్న పరిస్థితిని చూసి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. టీడీపీ హయాంలో మహిళలకు రక్షణ లేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో వారి రక్షణ కోసం దిశ, ఫోక్సో తదితర చట్టాలు తీసుకు వచ్చినట్లు తెలిపారు. అనంతరం 756 సంఘాలకు గాను రూ.5.94 కోట్ల మెగా చెక్కును అందజేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, ఎంపీపీ గంగమ్మ జెడ్పీటీసీ అశోక్, సర్పంచ్ గంగాదేవి, వైస్ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి, ఎంపీడీఓ వెంకటేవ్వర్లు ఏపీఎం రామాంజనేయులు, వైస్ సర్పంచ్ వేణు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

సోమందేపల్లి: అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలాజీ నగర్‌లో జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల లబ్ధి గురించి వివరిస్తూ బ్రోచర్లు అందించారు. గతంలో జన్మభూమి కమిటీల పెత్తనంతో అర్హులకు పథకాలు అందేవి కాదన్నారు. చేనేత కార్మికుల కోసం నేతన్న నేస్తం ద్వారా రూ.24 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. నాడు–నేడుతో పాఠశాలల అభివృద్ధి, జగనన్న గోరు ముద్ద ద్వారా నాణ్యమైన భోజనం, అమ్మ ఒడి లాంటి పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, సచివాలయ కన్వీనర్ ఇమాంవలి, నాయకులు కృష్ణా రెడ్డి, బాబు, ఎల్లారెడ్డి, నరసింహమూర్తి, సాయి, పుల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి బెస్త నాగభూషణ, కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా పట్టాభిషేక ఉత్సవం

పెనుకొండ: పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీరామ పట్టాభిషేక ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయంలో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ వేడుకలను ఘనంగా జరిపించారు. అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని బోయగేరిలో రామాలయంలో ఉట్ల పరుష, ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచు శ్రీనివాసులు, గ్రామపెద్దల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిపారు.

మందుల కంపెనీలను పునరుద్ధరించాలి

హిందూపురం టౌన్: ప్రభుత్వ రంగ మందుల కంపెనీలను పునరుద్ధరించాలని ఏపీ మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటివ్ అసోసియేషన్ నాయకులు అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో అధ్యక్షుడు రామమూర్తి, కార్యదర్శి సుబ్రహ్మణ్యం మాట్లాడారు. మందులు, వైద్య పరికరాలపై జీఎస్టీ ఉండరాదన్నారు. ఆరోగ్యం ప్రజల హక్కుగా ప్రభుత్వాలు ప్రకటించాలని కోరారు. సభ్యులు అనిల్ కుమార్, శివకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందిస్తున్న సరోజబాయి దంపతులు

గోరంట్ల: పట్టణంలోని కొలిమి చింత మాను వీధిలో నూతనంగా దాతల సహకారంలో నిర్మిస్తున్న సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయానికి సర్పంచు సరోజాబాయి దంపతులు రూ. 10,0116 విరాళం ప్రకటించారు. విరాళం మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులు టైలర్ క్రిష్టప్ప, నాగిరెడ్డిపల్లి నారాయణస్వామి, గణేష్ తదితరులకు అందజేశారు.

మన ఆరోగ్యం మన చేతుల్లోనే

పరిగి: మనమందరమూ మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని పీహెచ్‌సీ వైద్యాధికారులు తెలిపారు. కొడిగెనహళ్లిలో శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కొడిగెనహళ్లిలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ స్వరూపరెడ్డి ఆధ్వర్యంలో తొలుత ర్యాలీ నిర్వహించారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

హిందూపురం: రంజాన్ మాసంలో ఉపవాసదీక్షలు చేస్తున్న ముస్లింలకు విందు ఇవ్వడం పుణ్యకార్యమని ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక అల్‌హిలాల్ ఈద్గా మైదానంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముందుగా కోడికొండ చెక్‌పోస్టు నుంచి హిందూపురం చేరుకున్న ఎమ్మెల్యే.. నానెప్పనగర్‌లో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ ఆపరేషన్లకు డ్రిల్లింగ్‌మిషన్, స్కానింగ్ మిషన్‌తో పాటు ల్యాబ్ ఇతర సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని చైతన్య గంగిరెడ్డి, కృష్ణానాయక్ తదితరులు వినతిపత్రం అందించారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు నంబూరి సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

రేపు విశ్రాంత సైనికుల కార్యాలయం ప్రారంభం

మడకశిర: పట్టణంలో ఆదివారం ఉదయం 10 గంటలకు విశ్రాంత సైనికుల కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు మడకశిర విశ్రాంత సైనికుల సంఘం గౌరవాధ్యక్షుడు కల్లప్ప ఓ ప్రకటనలో తెలిపారు. కార్యాలయాన్ని సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కెప్టెన్ శేకన్న, గౌరవాధ్యక్షుడు వీకే రంగారెడ్డి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని విశ్రాంత సైనికులు, ప్రజా ప్రతినిధులు హాజరు కోవాలని కోరారు.

మళ్లీ జేడీఎస్ గూటికి చెన్నకేశవరెడ్డి?

పావగడ: స్థానిక రాజకీయ ప్రముఖుడు వళ్లూరు చెన్నకేశవ రెడ్డి మళ్లీ జేడీఎస్‌లోకి చేరే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. ఇంతకు ముందు ఆయన కేఆర్పీపీ వ్యవస్థాపకుడు గాలి జనార్ధనరెడ్డి సమక్షంలో కేఆర్పీపీలో చేరాడు. అనంతరం పార్టీ అధ్యక్ష పదవి దక్కక పోవడంతో మళ్లీ ఆయన సొంత గూటికి చేరుకోడానికి ఏకంగా జేడీఎస్ అధినేత, మాజీ సీఎం కుమారస్వామితో శుక్రవారం చర్చలు జరిపాడు. ఈ నేపథ్యం లో ఆయన త్వరలో జేడీఎస్‌లోకి చేరే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి.

కాంగ్రెస్‌లో చేరిక

పావగడ: స్థానిక బీజేపీ బహిష్కృత నేత ఉమేశ్ ఎట్టకేలకు శుక్రవారం కాంగ్రెస్ గూటికి చేరాడు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఉమేశ్‌ను బీజేపీ అధిష్టానం ఇప్పటికే పార్టీ నుంచి బహిష్కరించింది. దీంతో ఆయన స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణప్ప, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి హెచ్‌వీ వెంకటేశ్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇతనితో పాటు జేడీఎస్‌కు చెందిన గిరీశ్, బాలమ్మనహళ్లి తిమ్మప్ప సైతం కాంగ్రెస్‌లో చేరారు. వీరికి స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణప్ప కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రై డే



మాట్లాడుతున్న బైబిల్ మిషన్ చర్చి పాస్టర్ సుధాకర్

పెనుకొండ: పట్టణంలో బైబిల్ మిషన్ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడేను ఘనంగా జరిపారు. పాస్టర్ సుధాకర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

లేపాక్షి: మండలంలోని లేపాక్షితో పాటు కల్లూరు, కంచిసముద్రం, రాజీవ్ కాలనీ, శిరివరం, మానేపల్లి గ్రామాల్లో శుక్రవారం క్రైస్తవులు గుడ్‌ఫ్రైడేను జరుపుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు.

అమరాపురం: మండలంలోని కోపేర్నహోమ్, బెరాకా చర్చిలో శుక్రవారం శుభ శుక్రవారం గుడ్ ఫ్రై డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రార్థన మందిరాల్లో క్రైస్తవులు యేసు ప్రభువు కల్వరీలో శిలువ కాబడిన రోజును శుభ శుక్రవారంగా జరుపుకుంటామని పాస్టర్ శ్రీనివాస రావ్. సాల్మన్‌రాజు వివరించారు. అనంతరం వివిధ కీర్తనలను పాడి వినిపించారు.

మడకశిరరూరల్/రొద్దం: మండలంలో క్రైస్తవులు శుక్రవారం గుడ్ ఫ్రై డే జరుపుకున్నారు. క్రైస్తవులు ప్రార్థనమందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

హిందూపురం: మెయిన్ రోడ్డులోని సీఅండ్‌ఐజీ చర్చిని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. క్రైస్తవులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ప్రార్థనలు చేశారు.

'జగనన్నే మా భవిష్యత్తు' ఓ రికార్డు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి, నాయకులు

మడకశిర: జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమం దేశంలో ఓ రికార్డు కానుందని స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఊరూరా పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అర్హత ఉన్న వారికి సంక్షేమ పథకాలు అందకపోతే అలాంటి వారిని గుర్తించి సంక్షేమ పథకాలను మంజూరు చేయించడానికి కృషి చేస్తామన్నారు.ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని శ్రేణులను కోరారు. అంతే కాకుండా గత ప్రభుత్వం చేసిన మోసాలను కూడా ప్రజలకు చెప్పాలన్నారు. వైఎస్‌జగన్‌కు మద్దతుగా లబ్ధిదారుల కుటుంసభ్యుల ఫోన్లలో మిస్డ్ కాల్ ఇప్పించడంతోపాటు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ప్రతి గుమ్మానికి అతికించాలని సూచించారు. ప్రజల ఇష్టంతోనే ఇవన్నీ చేయాలన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, జేసీఎస్ కన్వీనర్లు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పని చేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రామచంద్రారెడ్డి, రామిరెడ్డి, రామకృష్ణ, నాగరాజగౌడ్, చంద్రప్ప, సత్యనారాయణరెడ్డి, వెంకటలక్ష్మమ్మ, జయరాజ్, యంజారేగౌడ్, శివన్న, విక్రమ్, శ్రీనివాసరెడ్డి, శివకుమార్, నాగేంద్ర, నాగేంద్రయాదవ్, మూర్తి, మంజునాథ్, చిక్కన్న, నాగేంద్ర, రాజేష్, నరసింహారెడ్డి, భూతరాజు, నరసింహమూర్తి, రాధమ్మ, ఈరన్న, నరసింహమూర్తి పాల్గొన్నారు.